క్లుప్తంగా

లంబోదరునికి 20 కేజీల లడ్డూ ప్రసాదం



వినాయకునికి నైవేద్యంగా సమర్పించిన 20 కేజీల లడ్డు

టంగుటూరు: టంగుటూరు బ్రహ్మంగారి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయకునికి కమిటీ నిర్వాహకులు 20 కేజీల లడ్డూ ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించారు. దీంతో భక్తులు భారీ లడ్డూను ఆసక్తికరంగా తిలకిస్తున్నారు.

196 పొగాకు బేళ్లు తిరస్కరణ



వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం నిర్వహించిన వేలంలో 196 పొగాకు బేళ్లను వ్యాపారులు వివిధ కారణాలతో తిరస్కరించారు. తూర్పునాయుడుపాలెం, కాకుటూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1162 బేళ్లను రైతులు వేలానికి తీసుకురాగా 966 బేళ్లను కొనుగోలు చేసి 196 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.358, కనిష్ట ధర రూ.195, సరాసరి రూ.313.67 పలికింది. వేలంలో 46 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

సీపీఐ నాయకుడు రంగనాయకులు మృతి



వలేటి రంగనాయకులు మృతదేహం

పొన్నలూరు: మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు వలేటి రంగనాయకులు(93) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. కొన్నేళ్లుగా రంగనాయకులు కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా అనేక భూ పోరాటాల్లో, పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారు. రంగనాయకులు పార్థివదేహాన్ని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరారెడ్డి, కమ్యూనిస్టు నాయకులు ఎంవీ శేషారెడ్డి, కాట్రగడ్డ నరసింగరావు, లాజరు సందర్శించి నివాళులర్పించారు.

గణపతి బప్పా మోరియా



పామూరులో వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న భక్తులు



కనిగిరిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



సీతారాంపురంలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు



రూ.1.30లక్షలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి

కనిగిరి రూరల్: వినాయకుని నిమజ్జనోత్సవం బుధవారం వైభవంగా సాగింది.పట్టణంలోని పాతూరు, వాల్మీకి వీధి, కొత్తపేట, ప్రధాన సెంటర్, బీసీ కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన సుమారు 20 విగ్రహాలు బుధవారం రాత్రి నిమజ్జనానికి తరలించారు. కోలాట నృత్య ప్రదర్శనలతో.. జై జై గణేశా.. నినాదాలతో పట్టణమంతా మార్మోగింది. సీఐ ఎస్కే ఖాజావలి పర్యవేక్షణలో, ఎస్సై టి.త్యాగరాజు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కొత్తపేటలో జరిగిన వినాయక లడ్డు వేలంపాటలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి రూ.1,30,116లకు దక్కించుకున్నాడు. కస్తూరిరెడ్డి, హజరత్తమ్మ దంపతులు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి మేళ తాళాలతో లడ్డును ఇంటికి తీసుకెళ్లారు.

సింగరాయకొండ: పాకల సముద్రంలో బుధవారం వినాయక నిమజ్జనాలు బుధవారం కోలాహలంగా సాగాయి. చుట్టుపక్కల మండలాలైన మర్రిపూడి, కనిగిరి, కొండపి, జరుగుమల్లి, టంగుటూరు, కందుకూరు, తదితర మండలాల నుంచి విగ్రహాలు భారీగా తరలివచ్చాయి. తీరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సీహెచ్ హజరత్తయ్య ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని మూడు మండలాల పోలీసుస్టేషన్ సిబ్బంది, రామాయపట్నం మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు. బుధవారం మొత్తం 110 విగ్రహాలు నిమజ్జనానికి వచ్చినట్లు ఎస్సై బి.మహేంద్ర తెలిపారు.

పామూరు: మండలంలో వినాయక నిమజ్జనం ఉత్సాహంగా సాగింది. నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నిమజ్జన వేడుకల దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ ఎం భీమానాయక్, ఎస్సై యం.వెంకటరాజేష్‌లు పర్యవేక్షించారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని సీఎస్‌పురం వడ్డెపాలెంతోపాటు మండలంలోని వి.బైలు, శీలంవారిపల్లె పలుగ్రామాల్లో సకల గణాధిపతి గణేషుని నిమజ్జనోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. మండపాల్లో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న గణనాథుని భక్తులు మంగళ వాయిద్యాలు మేళతాళాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ఉత్సవంగా నిమజ్జనానికి తరలించారు. ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.

వెలిగండ్ల: మండలంలోని పెరుగుపల్లిలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి, హుస్సేన్‌పురం సర్పంచ్ దద్దాల మంజుభార్గవి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెరుగుపల్లి గ్రామ మహిళలు సర్పంచ్ దద్దాల మంజుభార్గవిని బుధవారం ఘనంగా సన్మానించారు.

హనుమంతునిపాడు: వినాయకచవితి వేడుకలను పురస్కరించుకొని ఐదు రోజుల పాటు పూజలందుకున్న గణనాథున్ని బుధవారం నిమజ్జనానికి తరలించారు. మండలంలోని గాయంవారిపల్లి, నరవగోపాలుపురం, సీతారాంపురం, నందనవనం గ్రామాల్లో గురువారం ఉత్సవంగా నిమజ్జనానికి తరలించారు. ఎంపీపీ గాయం సావిత్రి స్వగ్రామం గాయంవారిపల్లిలో నిర్వహించిన నిమజ్జనోత్సవంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.



పెరుగుపల్లిలో గణపతికి ప్రత్యేక పూజలు చేస్తున్న సర్పంచ్ దద్దాల మంజుభార్గవి



గాయంవారిపల్లిలో నిమజ్జనంలో ఎంపీపీ గాయం సావిత్రి

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గాయం తిరుపాలురెడ్డి, ఎంపీటీసీ నారాయణస్వామి, ఎం శ్రీనివాసులరెడ్డి, నాలి కొండలు, ఇట్టెం క్రిష్టా, బాలు పాల్గొన్నారు.



కొండపి మండలం కె.ఉప్పలపాడులో..



పాకలలో గణనాథున్ని నిమజ్జనానికి తీసుకువెళ్తున్న భక్తులు



నిమజ్జనోత్సవంలో పాల్గొన్న యువత



పాకలలో భక్తులకు సూచనలు చేస్తున్న పోలీసులు

ప్రభుత్వ వైఫల్యంతోనే వరద కష్టాలు

● మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: కూటమి ప్రభుత్వ వైఫల్యంతోనే విజయవాడ గతంలో ఎన్నడూ లేని విధంగా వరద ముంపునకు గురై లక్షలాది మంది నిరాశ్రయులయ్యారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. వాతావరణ శాఖ, నీటి పారుదల శాఖలు ముందస్తు సమాచారం ఇచ్చినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే 50 మందికి పైగా మృత్యువాత పడ్డారన్నారు. ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించి ఉంటే ఇంత మంది మరణించే వారు కాదన్నారు. వరద ముందస్తు చర్యల్లో గానీ, వరద వచ్చినా తరువాత సహాయక చర్యల్లోనూ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. వరద ముంచెత్తి 10 రోజులు దాటినా ఇప్పటికీ ప్రజలు కోలుకోలేదని, ప్రభుత్వం ప్రాథమిక అంచనాలు కూడా సిద్ధం చేయలేకపోయిందన్నారు. ప్రభుత్వం సత్వరమే బాధితులకు నష్టపరిహారం అందిస్తే వారికి కొంత ఊరటగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రచార యావకే పరిమితమై ప్రజలను గాలికొదిలేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఇంటిని కాపాడేందుకు వెలగలేరు రెగ్యులేటర్ ద్వారా విజయవాడ మీదకి నీటిని వదిలారని ఆరోపించారు. వరద ముంచెత్తడంతో రోజులు ప్రజల తరబబడి సాయం కోసం ఎదురుచూశారని, ఎంతో నరకయాతన అనుభవించారన్నారు. కనీసం గుక్కెడు మంచినీరు కరువై ప్రజలు ఎంతో అవస్థలు పడ్డారన్నారు. ఇంతటి ఘోర విపత్తుకు, సహాయక చర్యల వైఫల్యానికి చంద్రబాబు ప్రభుత్వమే కారణమన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు తన పబ్లిసిటీ కోసం పనిచేస్తున్నారు తప్ప వరద బాధితులను ఆదుకోవాలనే చిత్తశుద్ధి ఎక్కడా కనిపించడం లేదంటూ విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకొని డైవర్షన్ చేసేందుకు బొట్ల కుట్ర పేరుతో సరికొత్త నాటకాన్ని తెరతీశారన్నారు. అందులో భాగంగానే మాజీ ఎంపీ నందిగం సురేష్ అరెస్టు, బొట్ల కుట్ర అంటూ డైవర్షన్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకుని వరద బాధితులను ఆదుకునే ప్రయత్నం చేయాలని హితవు పలికారు.

గణనాథులకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజల్లో దద్దాల మంజు భార్గవి



గుడిపాడులో వెండి కలశాన్ని పాటలో దక్కించుకున్న మూలె కృష్ణారెడ్డి



కొత్తపేటలో కోలాట ప్రదర్శనలు

కనిగిరి రూరల్: వినాయకచవితి పురస్కరించుకుని కొలువుదీరిన గణనాథులకు వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని 1వ వార్డు, బీసీ కాలనీ తదితర చోట్ల జరిగిన విశిష్ట పూజల్లో దద్దాల మంజు భార్గవి, మాజీ ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ తమ్మినేని సుజాతరెడ్డి, నాగమణి విశిష్ట పూజలు చేశారు. కొత్తపేటలో జరిగిన ప్రత్యేక పూజల్లో కౌన్సిలర్ పులి విజయ లక్ష్మి, పులి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. కొత్తపేట విగ్రహం వద్ద కొలాట నృత్య ప్రదర్శనలు అత్యంత వైభవంగా జరిగాయి. గుడిపాడులో వెండి కలశానికి వేలం పాట నిర్వహించగా గ్రానైట్ ఫ్యాక్టరీ యజమాని మూలే కృష్ణారెడ్డి రూ 57,116లకు పాడి దక్కించుకున్నాడు. అలాగే వినాయక లడ్డూ ప్రసాదాన్ని తిప్పలూరి పెద్ద నారాయణరెడ్డి రూ 70,516లకు పాడి దక్కించుకున్నారు.

అంగన్‌వాడీలు అమ్మఒడి లాంటివి



నేరేడుపల్లిలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ జరీనా



పౌష్టికాహార ఆవశ్యకతపై ప్రదర్శనలో వివరిస్తున్న సూపర్‌వైజర్ కృపావరం



వ్యాసరచన నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ

పామూరు: అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మఒడి లాంటివని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.దేవకృపావరం అన్నారు. మండలంలోని కోడిగుంపల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార ఆవశ్యకతను గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు వివరించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో పౌష్టికాహార ఆవశ్యతపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

పీసీపల్లి: మండల పరిధిలోని నేరేడుపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ జరీనా మాట్లాడుతూ తల్లులు, బాలింతలు, గర్భిణులు, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం తల్లులు, పిల్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

సీఎస్‌పురం(పామూరు): పౌష్టికాహార ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు అవగాహన కలిగి విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.దేవకృపావరం అన్నారు. మండలంలోని నల్లమడుగుల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ కృపావరం మాట్లాడుతూ అధిక పౌష్టికాహారం ఉన్న ముడిధాన్యాలు, పండ్లు, ఆకుకూరలు తినాలని సూచించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని వసతులు కేంద్రాల్లో కల్పిస్తున్నారన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం పౌష్టికాహారం పంపిణీచేశారు. ఏఎన్ఎం ఆంథోనమ్మ, సచివాలయ సిబ్బంది అనూష, ఏలియ, ఆశాజ్యోతి, పలువురు గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

వెలిగండ్ల: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 12వ తేదీన ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామచంద్రరావు తెలిపారు. సభ్యులంతా విధిగా సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

కందుకూరు డివిజన్

✆ 90102 24456

Office mail : sakshiongads@gmail.com

జీవామృతంతో విత్తన శుద్ధి మేలు



విత్తన శుద్ధి చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

టంగుటూరు: జీవామృతంతో విత్తన శుద్ధి ఎంతో మేలని ప్రకృతి వ్యవసాయం ఐసీఆర్ పి.సుజాత అన్నారు. రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ న్యాచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని కందులూరులో వరి విత్తనాలకు బీజామృతంతో విత్తన శుద్ధి చేశారు. ఈ సందర్భంగా విత్తనశుద్ధి కలిగే ఉపయోగాలను వివరించారు. రైతులంతా తప్పనిసరిగా అన్ని రకాల పంటలకు బీజామృతంతో విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జి విజయలక్ష్మి, ఐసీఆర్‌పీలు హరిత, జ్యోత్స్న, శ్రేణి, శృతి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

టంగుటూరు: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను రవాణా శాఖ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. జరుగుమల్లి మండలం నుంచి ఇసుక ట్రాక్టర్‌తో టంగుటూరు వైపు తరలిస్తుండగా రవాణాశాఖ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర ప్రసాద్ పరిశీలించి ఎటువంటి అనుమతులు లేకుండా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

మృతుని కుటుంబానికి చింతలచెరువు ఆర్థిక సాయం



మృతుని కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న దాత చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

పామూరు: మండలంలోని వగ్గంపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు బైరెడ్డి శంకర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈసందర్భంగా రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నాయకుడు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి బుధవారం మృతుడు బైరెడ్డి శంకర్‌రెడ్డి నివాసానికి వెళ్లి దశదిన కర్మలో పాల్గొని కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రు.లక్ష ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చి ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్.సెంట్రింగ్‌చాంద్‌బాషా, రెడ్డి సంక్షేమ సంఘ నాయకులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ రెక్కల అనితారెడ్డి, కేతు బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, ఎలికా అచ్చయ్య, ఆర్.వెంకటేశ్వరరెడ్డి, రవీంద్రారెడ్డి, బ్రహ్మారెడ్డి, ఫణీంద్రారెడ్డి, పుట్లూరి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కందుకూరు బ్రాంచ్-00854, ఓ.వి. రోడ్డు, కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

స్వాధీనతా ప్రకటన

(స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ మున్నలూరి వెంకట రమణయ్య,** తండ్రి: మున్నలూరి వెంకటేశ్వర్లు, ఫ్లాట్ నెం.204, 2వ అంతస్తు, గణేష్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, ఇప్పగుంట రోడ్డు, కందుకూరు - 523105 **(ఎన్‌పిఏ లోన్ అకౌంట్ నెం.లు : హోమ్‌లోన్ అకౌంట్ నెం. 33174975871, టాప్ అప్ లోన్ అకౌంట్ నెం. 38263380933 & సురక్ష లోన్ అకౌంట్ నెం. 33174978475)** వారు **తేది.01-07-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.27,99,447/-** (అక్షరాల ఇరవై ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు వ్యయాలు మరియు ఇతర ఖర్చులు కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.01-07-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్ 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తులను **తేది.06-09-2024న లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/తనఖాదారు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.01-07-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.27,99,447/-** (అక్షరాల ఇరవై ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు/ తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2387/2013, తేది.08-08-2013 ప్రకారం): ఎ -షెడ్యూలు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్ట్రేషన్, వార్డు నెం.26, 3వ బ్లాక్, సర్వే నెం.867, డి.నెం.17-3-4/204 లోని ఎ.2.62 సెంట్ల మొత్తంలో 800 చ॥గ॥ల విస్తీర్ణంతో కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, ఇప్పగుంట రోడ్డు వద్ద గల గణేష్ రెసిడెన్సీ ఆస్తి. **హద్దులు: తూర్పు:** గుండబోయిన సుబ్బారెడ్డి మొ॥ వారి స్థలం, **దక్షిణం:** ఇప్పగుంట రోడ్డు, **పడమర:** కొచ్చెర్ల వరలక్ష్మమ్మ & సుబ్బమ్మ గార్ల స్థలం, **ఉత్తరం:** కొచ్చెర్ల సుబ్బయ్య & బ్రాహ్మణకాక వెంకయ్య గార్ల స్థలం.

ఈ హద్దులలోని గణేష్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ స్టిల్ట్ మరియు జి + 4 ఆర్‌సిసి భవనంతో కలదు.

బి-షెడ్యూలు : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ రిజిస్ట్రేషన్, వార్డు నెం.26, 3వ బ్లాక్, సర్వే నెం.867, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, ఇప్పగుంట రోడ్డు వద్ద గల గణేష్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు గల ఫ్లాట్ నెం.204. **హద్దులు : తూర్పు :** 7 అ॥ల వెడల్పు ఉమ్మడి వరండా, **దక్షిణం :** ఫ్లాట్ నెం.203, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై

ఈ హద్దులలోని ఫ్లాట్ నెం.204 ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియా 1238 చ॥అ॥లు, స్టిల్ట్ ఏరియా నందు కార్ పార్కింగ్ స్థలం మరియు ఇతర ఫిక్చర్స్ & ఈ ఫ్లాట్‌కు అటాచ్ చేయబడిన ఫిట్టింగ్స్ మరియు ఇతర ఈజిమెంటరీ మరియు దారి యొక్క కస్టమరీ హక్కులతో కలదు.

తేది : 06-09-2024 — సం/- అధీకృత అధికారి

ప్రదేశం : కందుకూరు — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు బ్రాంచ్, కందుకూరు